కథానిక :

అడ్డగట్టు

'శ్రీ తటవర్తి'

గోవర్ధనం సంపన్నగృహస్థు. కష్టపడి పెద్దలు మెరకుపల్లం ముప్ఫయిన లక్షై ఎకరాలు సంపాదించారు. విశాలమైన లోగిలి ధాన్యం గాదులు బోలెడుచరాస్తి. ఆ ఊరిమొత్తానికి వర్ధనం పిల్ల జమీందారు సంసారం ఏ ఒడిదుడుకూ లేకుండా జరగిపోతోంది పరివారం ఒక్కతనూ పెళ్లాం ఇద్దరు ఓడ్డలు. చాలా రొఖ్ఖంకూడా నిల్వచేశాడు. వ్యవసాయం పాలికి కౌలుకి ఇవ్వక స్వంతంగా సేద్యం చేస్తున్నాడు.

ఆగ్రామం చిన్నపల్లె. అందరూవర్ధనం అంటే చాల గౌరవంచేస్తారు. ధనవంతుడు గనుక వర్ధనం వల్ల సాయంకోరేవాళ్లు - ఇప్పుడు కాకపోయినా ఎప్పుడైనా ధనవంతునితో పని కలగక పోదని అతనిమాటకు ఎదురు చెప్పేవారు కారు.

కాని వర్ధనం మాటలలోనే గాని ఉదారుడు క్రియలలో కాడు. ఎవరికైనా ఏదైనా సాయంచేశాడా అంటే అందులో వానికి స్వార్థం నిండి ఉందన్నమాట. అందరి పశువులు తోలుకువచ్చి ముందుగా తన వ్యవసాయం పనులుపూర్తిచేసుకోవడం. కాల్వకు నీరురాగానే ముందుగా తన పొలాలు తడిపించుకోవడం ఆగ్రామం తనకు విశ్వేయసేవకునిలాగ పనిచేయవలసినదే అని అతని ఉద్దేశ్యం. ఏ రైతూ ఇతనిని ప్రతిఘటించలేకపోయేవారు డబ్బుగలవాడితో స్పర్థకు చాలక.

గోవర్ధనంనిరంకుశప్రవర్తన అందరూ గ్రహించారు. ఆయనస్వభావం ప్రజలకు నచ్చలేదు. చాటుచాటుగా కొంచెం కొంచెం ఆయనికి తెలిసేటట్లుగానే విముఖత చూపించసాగారు. నిర్లక్ష్యం చూపించారు. హద్దుమీరి పోయిన అక్రమాలరికట్టాలని నిశ్చయించుకొన్నారు. శాంతిగా - తృప్తిగా - సంతోషంగా కలకలలాడే ఆగ్రామంలో వర్ధనం ధూమకేతు వయ్యాడు.

తాను ధనవంతుడ నని-తన కెందు నేయడ్డూ లేదని అభిమానం - అహంభావం హద్దు మీరి పోయింది గోవర్ధనానికి. రెచ్చిపోయాడు. తన శక్తి సామర్థ్యాలు చూపించి వాళ్లను పైకి లేవనీయకుండా త్రొక్కివెయ్యాలనుకొన్నాడు. అంతే కాని తన నడతలోని అక్రమం- దోషం అర్థం చేసుకోలేకపోయాడు. ధనమదం అతణ్ణి అంధునిగా జేసివేసింది.

విత్తం హెచ్చిన కొలదీ ఉదారతకూడా హెచ్చడం అక్కడక్కడ లేకపోలేదు. కాని వాళ్లవాళ్ల సంస్కారమది?

గోవర్ధనం చేనికి నీరు పెడుతున్నాడు. ఈతని చేనికి ముందుగా కాల్వకు చేఱి నారాయుడి కొక్క ఎకరం పల్లపుచేనుంది. ఎగువనుంచి కాల్వ ప్రవహిస్తోంది. నారుమడి ఎదిగి ఉంది. తనచేనికి అడ్డుగట్టు తీసివేశాడు. నీరు విసురుగా పొలములో పడుతోంది. గోవర్ధనం చేలోకి నీరు వెళ్ళడం ఆగిపోయింది. అతని పాలేరు వెంకన్న పరుగెత్తివచ్చాడు. నారాయుడుచేను గట్టుమీదకు రాగానే తమ చేలో నీరు పడక పోవడానికి కారణం గ్రహించాడు. నారాయుడు తన చేలో దమ్ముచేసుకొంటూ ఉన్నాడు.

వెంకన్న మామూలు మనిషికాడు. జమీందారుగారి పెద్దపాలేరు. తన హోదా తూచి చూచాడు నారాయుడు గడ్డిపరకలాగ తోచాడు.

"నారాయుడూ! అడ్డగట్టు తీశావా! కట్టివెయ్యి. మా పొలాలు తడియడంలేదు."

"కట్టివేస్తే మా పొలమూ తడవదుగా! అన్నాడు ముభావంగా అరకదున్నుకుంటూ."

"మా కమతమంతా ఏటా ముందుగా తడుపుకోవడం రివాజు. మరి ఇదేమిటి?"

"రివాజు కాదు. మా నారుమళ్లు ఎదగక - దూడలు దొరకక-డబ్బులేక మానేస్తున్నాం. అంతేగాని...—

"వీల్లేదు. మా చేనే ముందుగా తడియాలి."

"అని ఎక్కడా లేదు. సర్కారుకు తీర్వాయి మేమూ ఇస్తున్నాం."

అంత డబ్బున్నవాని పాలేరు ఒక సామాన్యుడి తిరస్కారం సహించగలడా? ఆ భావంతోనే కొంచెం గట్టిగా అన్నాడు—

"మెల్లగా చెప్పాను..."

"పోనీ గట్టిగా చెప్పు వెంకన్నా" అన్నాడు నారాయుడు.

వెంకన్నకు కోపం అగింది కాదు. గద్దించాడు.

"ఇదిగో నేను కట్టివేస్తున్నాను. రా అడ్డగించు చూస్తాను."

అరక ఆపివేసి నారాయుడు అడ్డకట్టు దగ్గరకు వచ్చాడు...వెంకన్నపిలుపు అతని కెల్లాగో అనిపించింది. అసలు నారాయుడతి శాంతస్వభావం కలవాడు. మీదపడి కొట్టినా తుడుచుకుపోయేవాడు. కాని యీ నిమిషంలో అతనికీ ఆవేశం కలిగింది. ఆ భావంతోనే "వెంకన్నా కూలికి వచ్చి విసం త్రాగేవాడుండకు. మన మిద్దరం పోట్లాడుకోవడమంత మంచి పనికాదు. పాలేరుకే అంత పట్టుదలా-ధైర్యం ఉంటే స్వంతచేనుకోసం నాకు ఉండవా? అడ్డకట్టు వెయ్యి ఏమాత్రం వేస్తావో?" అన్నాడు.

నారాయుడినోటినుంచి ఇట్టి మాటలు, ఇట్టి స్వరం వెంకన్నేకాదు ఆ వూళ్లో ఎవరూ ఎప్పుడూ వినియెరుగరు. తన యజమాని ధనం-తన ప్రాణరక్షణకు చాలదని వెంకన్న భయపడ్డాడు. అదీకాక యీ యేడే యీ కమతంలో వున్నాడు. మళ్ళీ యేడు ఎక్కడో!అటువంటప్పుడెందుకు వ్యర్థంగా దెబ్బలాట కొని తెచ్చుకోవడం? అనుకొన్నాడు. కాని బెట్టు పోనీలేక-"సరే నువ్వు లెక్కా? యజమానితో చెప్పలేదని సందేహిస్తున్నాను గాని లేకపోతేనా! ఇదిగో మా కామందునే తీసుకువస్తానుండు" అంటూ ఊళ్లోకి పరుగెత్తాడు.

చద్దిఅన్నం తిని చుట్టలు చుట్టుకొంటూ అరుగుమీద కూర్చున్నాడు వర్ధనం., పెద్దపాలేరు రాక చూచాడు. చలిదిముంత పొలానికే వస్తుందిగా! అనుకొంటూ ఏరా! ఇల్లా వచ్చావు? అన్నాడు.

"నారాయుడుగారు తన చేనికి నీరు పెట్టుకొంటున్నారు. మన చేను తడియడం లేదు... అన్నాడు సంకోచిస్తూ వెంకన్న.

"నారాయుడా? కట్టివేయలేకపోయావా? ఈ కాస్తకోసం ఇక్కడిదాకా వచ్చావా ఏదో మునిగిపోయినట్టు?" అన్నాడు కొంచెం గట్టిగా గోవర్ధనం.

"ఆయన అక్కడే ఉన్నాడండి. తన గట్టు దగ్గరికి వస్తే మాట దక్కదన్నాడండి" అందుకని మీతో—

"ఏడిశావు. చవటపెద్దమ్మా అడ్డం వస్తే గెంటిపారవెయ్యలేక - ఇంతదూరం - పనికట్టుకొని వచ్చావా- సరే నేను వస్తాను వాడికి యీ మధ్య కొంచెం కొవ్వు బలిసిందంటూ లేచాడు.

నారాయుడిధిక్కారం తనకు సవాలుగా తోచింది. తన పాలేగును అంటే ఒకటి తన్నంటేవే అొకటా? తన బలం - తన ధనం - అభిమానం - గర్వం అన్నీ ఒక్కసారిగా చేతులు జోడించుకొని మూర్తిమంతాలయి తన ఎదుట నిలిచినట్లుగా అతనికి తోచింది. లోపలికి వెళ్లి కండువా భుజాన వేసుకొని చేతికర్ర పట్టుకొని విసురుగా బయలుదేరాడు.

అతని వెనకాలే వెంకన్న పరుగెత్తుకొంటూ వస్తున్నాడు. ఈ సంగతి ఊరంతా పాక్కిపోయింది. అందరూ అటు పరుగెత్తారు.

నారాయుడి చేనిగట్టుకు వచ్చాడు గోవర్ధనం. నారాయుడక్కడే ఉన్నాడు. "వెంకన్నా కట్టు వెయ్యి" అన్నాడు నారాయుడికి వినపడేలాగ.

పరిస్థితి అంతా చూచాడు నారాయుడు. ఆలోచించాడు క్షణమాత్రం. యజమానిధైర్యం చూచుకొని వెంకన్న కట్టువద్దకు వచ్చాడు.

వెంకన్నా ఇందాక చెప్పాను. మళ్లీ సిద్ధపడుతున్నావు. అంటూ నారాయుడు అడ్డకట్టు దగ్గరగా వచ్చి - వెంకన్నా ప్రాణంమీద ఆశ వదులుకొనే వచ్చావా? సరే- రా. అంటూ చేతిలోని కర్ర అక్కడ గట్టిగా నేలలో పాతి చెరుకుగిరాయి కొట్టి చుట్ట వెలిగించాడు.

"నారాయుడూ! మా చేను తడవాలి. లేకపోతే......

"మాది బాగా పల్లం. పదిగంటల ప్రొద్దెక్కే సరికి తడిసిపోతుంది. తరువాత మీ యిష్టం... అన్నాడు నారాయుడు. అంతటి స్థితిపరుడు - ఇన్నాళ్లు తన ఆజ్ఞ సుగ్రీవాజ్ఞలాగ చెలాయించుకొంటూఉన్న వ్యక్తికి తిరస్కారమా? అతనికి కూడా గడువా!

"భవిష్యత్తు బాగా ఆలోచించు. కాలసర్పంతో చెలగాటం చెయ్యకు. అంటూ వర్ధనం ఓ అస్త్రం విసిరిచూచాడు.

ఈ బెదరింపుకు నారాయుడు జంకలేదు. అతనిలో న్యాయం - ధర్మం ఉంది. ఇదే అతని ధైర్యం. ఇవే అతని కాధారాలు.

"ఎందు కంతవరకు వెడతావు? అంత ఆస్తి ఉన్నవాడివి నీకే ముందుగా ఓొప్పుకొని బాగా పండించుకోవాలని ఆశ ఉంటే బక్కరైతును ఒక్కెకరం పొలంమాత్రంతో ఉన్నాను. నాకెంతగా ఉండాలో ఆలోచించు. ఇంతకూ పూటలూ- రోజులూ కావు. రెండు గంటలు. సగంచేనప్పుడే తడిసిపోయింది.

వర్ధనం అతనిమాట నంగీకరించి యీ రెండు గంటలూరుకుంటే? అతని గౌరవం - దర్జా అంతాపోతుంది. తానింకా అందరికీ లోకువయిపోతాననుకొన్నాడు. అసలింతదాకా రానివ్వనేకూడదు. తీరా వచ్చినతర్వాత చివరవరకు సాధించి తీరవలసినదే. ఆవేశం ఆలోచనకు విరుగుడు.

"వెంకన్నా, అంత చేతగానివాడవు - పిరికిపందవు అయితే తప్పుకో. నేనే ఆపని చేస్తాను ఎల్లాగ యీ పెద్దమనిషి అడ్డగిస్తాడో చూడాలి. అంటూ పంచ పైకెగకట్టుకొని కండువా తలపాగ చుట్టుకొన్నాడు.

అయిదారుగురు గ్రామస్థులు ప్రోగై—

"గోవర్ధనం తొందరపడకు మేమంతా ఉండగా...అంటూ ఎవరో అంటూ ఉండగానే గభాలున చేలో కురికి అడ్డకట్టు కట్టబోతున్నాడు. నారాయుడాయన చేయి పట్టుకొని లాగాడు. గోవర్ధనం విడిపించుకొని తన పని చేస్తున్నాడు. ముందుకు వచ్చి నారాయుడాతని రెండు భుజాలు పట్టుకొని గట్టిగా వెనక్కి గెంటివేశాడు. దమ్ముచేస్తూ ఉన్న ఆచేనుబురదలో గోవర్ధనం కూలబడ్డాడు. తిరిగి కట్టుదగ్గరికి రాక - నారాయుడిమీదికి వెళ్లబోతూఉంటే అక్కడివాళ్లు దూరంగా లాగుకొనిపోయారు.

౨

గోవర్ధనం బరువైన హృదయంతో ఇంటికి వచ్చాడు. గ్రామంలోని ఆబాలగోపాలం తన్నెగతాళి చేస్తూ - నవ్వుతూ ఉన్నట్లు, వారి దృష్టిలో తానొక క్షుద్రకీటకంలాగ తోస్తూ ఉన్నట్లు భావించుకున్నాడు. సవారీబండి కట్టమని చిన్నపాలేరుతో చెప్పి లోనికి వెళ్లాడు.

భార్య రంగమ్మ ఏదో ప్రశ్నించబోయింది. సమాధానం చెప్పలేదు. నీళ్లు పోసుకొన్నాడు. దేహంమీది బురద అంతా కడుగుకొన్నాడు. మనోమాలిన్యమెంతకూ కడగలేక పోయాడు. తిన్నగా ఇనప్పెట్టె తెరచి చూచాడు. రూపాయిలకట్టలలో ఊపి రాడకుండా బాధపడుతూ ఉంది ధనదేవత. "మేమున్నాము. నీకేమి లోటు? ఏది అడ్డు? మావల్ల నీ కపార సహాయం లభిస్తుంది. ధైర్యంగా ఉండు" అంటూ పెద్దకట్టలు ఊరడించాయి. జేబు పట్టినన్ని తీసుకొన్నాడు. బయటకు వచ్చి సిద్ధంగా ఉన్నబండిలో కూర్చున్నాడు. భోజనం? అని అంటూ ఉన్న భార్య మాట వినిపించుకోలేదు.

తిన్నగా వేంకటాపురం పోనియ్యి-త్వరగా అని బండివాని కాదేశ మిచ్చాడు.

"ఎంత అవమానం!! ఎకరం కొంప్రగలవాడే ఇంత చేయగలిగితే ఎన్నో ఎకరాల కామందునురొక్కమింటిలో పడిమూల్గుతూ ఉంటే సహించి ఊరుకోవడమా? ఎంత నామర్దా జరిగిపోయింది. వాడిని నామరూపాలు లేకుండా మట్టిలో కలిపివేసిందాకా-ఆ ఎకరం నేలా నేను కలిపివేసుకొనేదాకా నిద్రపోను. ఎంత డబ్బైనా సరే సాధించి తీరతాను" అనుకుంటూ ఇంకా తొందరగా పోనిమ్మన్నాడు బండి.

పదకొండు గండలు దాటింది. వేంకటాపురం అక్కడికి రెండు క్రోసులదూరం. యజమాని కార్యవేగం గుర్తించి చెమట కార్చుకుంటూ పరుగెత్తుతున్నాయి ఎద్దు. మువ్వలూ-గంటలూ ధ్వనిలో-ఆ ఎండకీ-ఆవేశానికీ లెక్కచేయడం లేదు. పుట్లకొద్దీ బరువెక్కిన యజమాని దేహం. మనస్సూ వాటికి భారంగా తోచాయి. మామూలుగా ముప్పావుగంటలో చేరేబండి ఇరవైనిమిషాలలో వేంకటాపురం చేరింది. గేటులో బండి విప్పి కూర్చోమని గోవర్ధనం దిగి వెళ్లాడు.

వెంకటాపురం అంత పెద్దపట్టణంకాదు కాని అన్ని ఆఫీసులూ ఉన్నాయి. డిప్యూటీ తహసీల్దారు ఆఫీసుకువెళ్లి ఆయనతో మాట్లాడాడు. సబ్ఇన్స్పెక్టరుతో సలాహాచేశాడు. ప్లీడరు రంగస్వామి ఇంటికి వెళ్లాడు.

ఒంట్లో బాగా లేక కాఫీ త్రాగి హాలులో పడకకుర్చీమీద కూర్చుని పేపరు చదువుకొంటున్నాడు వకీలు. వర్ధనం తిన్నగా లోనికి వెళ్లి నమస్కారం చేశాడు.

వకీలును వర్ధనం బాగా ఎరుగును. లేచి స్వాగతం చెప్పుతూ ప్రక్కనున్న కుర్చీ చూపించాడు వకీలు.

"గోవర్ధనరావుగారూ! చాలా కాలానికి దర్శనం ఇచ్చారు. క్షేమమా? వ్యవసాయం తొందరలు కాబోలు. సరే కాని విశేషా లేమిటి? అంటూ గబగబా ప్రశ్నించాడు.

"ఒక చిన్నపని ఉండి వచ్చాను-మీ సలహా కావాలి."

"ఏమని ఆజ్ఞ?—"

జరిగిన చరిత్రమంతా ఆయనతో చెప్పాడు

(18 వ-పేజీ చూడుడు)

సర్వోత్కృష్టమైన
"కానన్ దేవన్"
తేయాకు మాత్రమే త్రాగండి.
Kanan Devan Tea
KANAN DEVAN TEA
Quality Production
చీఫ్ ఏజంటు : కర్నూలు, అనంతపూరు, కడప & చిత్తూరు జిల్లాలకు
కె. ఎ. జోషి, అనంతపురం.
టోకు వ్యాపారస్థులకు విశేష సౌలభ్యము
వివరములకు నేడే వ్రాయండి.

అడ్డగట్టు

(11-వ పేజీ తరువాయి)

వర్ధనం. "పగ సాధించాలి. ఉపాయం కావాలి" అన్నాడు.

"ఏమిటో, నాల్గు వాయించలేక పోయారా? ఇంతదూరం ఎందుకు ?" అన్నాడు మెత్తగా కరుకుదనం పుట్టించాలని.

"కాదండి. పరిస్థితులు మారిపోయాయి. ఏదో వెనకాల అంగబలం ఉండే ఇంత సాహసం చెయ్యగలిగాడు. కాగితంతో పొడవాలి. నెత్తురు త్రాగాలి. చంపాలి-అంతే."

"ఓ ఉపాయాలు లక్షలున్నాయి. కాని నే నీ మధ్య ఇల్లు కదలడం లేదు. మీ దర్శనం చేయాలని అనుకుంటూ ఉన్నాను. మీరే సాక్షాత్కరించారు. మీ అవమానం నాది. ముమ్మాటికీ నాది. సాధిస్తాను. సాధించడమే కాదు. అందరికీ మళ్లీ ఇల్లాగ చెయ్యకుండా పాఠం చెప్పతాను చూద్దురుగాని; నా తడాఖా......

"సందేహించకండి. మీ ఉపకారం మరచిపోను.

"అబ్బె మరి మేమున్న దెందుకు ? ఆప్తుల నన్ని విధాలా కాపాడడానికి కాదూ?"

గోవర్ధనం పిసినారి. కార్యం జరిగించుకుంటాడు కబుర్లతో. ప్రతిఫలం కాయో పండో ముట్టచెప్పతాడు. అంతే దమ్మిడీయైనా జారనియ్యడు. ఈతని స్వభావం వకీలు బాగా ఎరుగును. అదును కనిపెట్టాడు బాగా గుంజుకోవాలని తలపోశాడు.

"ఒక్క రధ్ధా కిమ్మత్తూ. ఛేనివాడు కుబేరుడితో చెలగాట మాడడమా! ఎంత సాహసం!! మంచికోసం మనం ఊరుకున్నామా ఇంక తల ఎత్తుకుని తిరగలేము - ఇది మన దౌర్బల్యంక్రింద గణించి అంతా నెత్తెక్కుతారు.

వర్ధనంహృదయం మండిపోతూ ఉంది. ఈ మాటలు చిరుకట్టె లయ్యాయి.

"ఉపేక్షించకూడదండి. కసి తీర్చుకోవాలి. వాడిని హత మార్చాలి.

"అదే ఆలోచిస్తున్నాను, మార్గ మేదా అని? పోనీ గట్టిగా చావమోదిస్తే వాడిని? దానితో వాడి రోగం......

"అది సాధ్యపడదేమో! నా సొమ్ము తింటూ ఉన్న నా జీతగాళ్లే నాకు సాయం రారని తేలిపోయింది. కాలంమార్పు అందులో స్వరాజ్యం వచ్చాక వాళ్లు మరీ రెచ్చిపోయారు. ధనవంతుల ప్రజ్ఞా - ప్రతిభా - సాగకుండా చెయ్యాలని."

"మీ మాట నిజం - సర్కారు వారి కండగా ఏర్పడింది. ఇంక వాళ్లదే పెత్తనం. వాళ్లదే రాజ్యం......

"అయితే ధనవంతుల ధనం ఎందుకు పనికొస్తుం దింక ? అవమానమ్ము సహించి ఊరుకోవలసినదేనా ? విత్తం - ఏమీ చెయ్యనేలేదా ?"

"సరే ఆలోచిద్దాము - మెల్లగా"......

"ఎప్పుడో కాదు. ఇప్పుడే ఆలోచించాలి. ఆలోచించడమే కాదు. కార్యరూపంలో పెట్టాలి - అప్పటిదాకా నే నింటికి వెళ్లను."

"తొందరపడకండి గోవర్ధనరావుగారూ! మీ ఆందోళన నే నెరుగకపోలేదు. నాకు మన నిమిత్తం లేదు."

"నే నుండగా మీ కేయిబ్బందీ రాదు. రానియ్యను. అందాక ఇదిగో ఇవి దగ్గర ఉంచండి అంటూ నాల్గు కాగితాలు ఆయన ఒళ్లో పడవేశాడు.

"ఏమిటో నా కెందుకు డబ్బు ? అందులో మీడబ్బు పుచ్చుకోవడమా ? నా ఇబ్బందులు ఆప్తులని చెప్పుకొన్నాను అంతేగాని" అంటూ తిరిగి ఇచ్చివేయబోయాడు.

అవమానంతో వర్ధనంమనస్సు చెడిపోయి ఉంది. పూర్వాపరాలాలోచించే శక్తి లేదు. ఇది బాగా కనిపెట్టాడు వకీలు.

"ఇప్పుడే స్థిరపరచాలంటారా? తొందరలోనే - అయితే వినండి అంటూ మెల్లగా ఏదో చెప్పాడు వకీలు వర్ధనంతో. సబిన్స్పెక్టరునుకూడా చూడండి. నేనూ మాట్లాడుతాను. కాని-అని ఇంకా ఏదో చెప్పబోయి ఆగిపోయాడు. ప్లీడరు చెప్పిన ఆలోచన నచ్చింది వర్ధనానికి. ఆ పేద నారాయుడిని కూకటివ్రేళ్లతో పెల్లగించివేసే ఉపాయం చెప్పాడు. ప్లీడరుధీశక్తికి మెచ్చుకున్నాడు గోవర్ధనం. తన హృదయంలోని బరువప్పుడే దిగిపోయినట్లుగా తోచింది. కాని అని ఏదో చెప్పబోతూ ఆగిపొయ్యారు. చెప్పండి అనుమానించకండి. అని అన్నాడు.

"అబ్బే. యస్. ఐ. ని మనవాడినిగా చేసుకొంటేనేగాని పని జరగదు. అతడు చాలా గట్టివాడు. పైగా ప్రజాప్రభుత్వం. ఎన్ని చిక్కులువచ్చాయో చూడండి. మునుపటిలాగ ప్రతి కార్యం సాఫీగా జరగడం లేదు. అన్నింటికీ అడుగడుగునా ఆటంకాలే అన్నాడు వకీలు తప్పతప్పగా.

"అదెంత పనండి, నేను మాట్లాడుతాను. ధనం చూచియైనా మనతో కలిసిరాడూ ? అన్నాడు కొంచెం గర్వంగా.

"సరిసరి. మీరు వెళ్ళి బేరం పెడితే అసలే కుదరదు. భయపడతాడు. చాలామంది ఉద్యోగస్థులు దెబ్బతిన్నారిటువంటి ఘట్టంలోనే. మీరే స్వయంగా మాట్లాడితే బెదిరిపోతాడు. మీ కెందుకు! మన పని జరిగేలాగ నే నేర్పాటు చేస్తానుగా...ఎల్లాగయినా కార్యసాధన కావాలి. ఎవరు మాట్లాడితేనేమి! అనుకొని—అయితే ఫీజెమాత్రం ఇవ్వవలసిఉంటుంద? అని ప్రశ్నించాడు.

"సలహాకే ఇంత ఇచ్చారు. పనిచేసేవాడి కెంత ఇవ్వాలో నేను చెప్పాలా ?......

గోవర్ధనం అనుమానించాడు. వెర్రిపట్టుదలతో ఇంత సొమ్ము మంచినీళ్లలాగ ఖర్చుపెట్టడమా ? అతనికి భయం వేసింది. పోనీ ఇంకో ఉపాయం; డబ్బు ఖర్చులేనిది చెప్పండి అని అంటే, రంగస్వామి ఏమనుకుంటాడో! పోనీ ఊరుకుందామా అంటే నాలుగువందలూ ఖర్చయ్యాయి. అదీగాక ఊరుకుని ఉంటే ఆ గ్రామంలో కాపురం చెయ్యడమే కష్టం అనుకున్నాడు. ప్రొద్దుటి అవమానం స్మరణకు రాగానే అతని శరీర మొక్కసారిగా కంపించిపోయింది.

ప్లీడరుగారూ ! ఏమాత్ర మివ్వాలో అంకె చెప్పండి. సందేహించకండి. మనపని జరగాలి కాని డబ్బు కేమి వెధవడబ్బు. అన్నాడు తానెంత ధనవంతుడో అంత పట్టుదలమనిషినని - డబ్బు ఖర్చుపెట్టడానికి వెనుదీయనివాడనని ప్లీడరుకు తెలియాలని అతని ఉద్దేశ్యం.

"ఏమోనండి. నా స్వంతవిషయం కాదుగదా? మీ రేమిచ్చినా సంతోషించి పని చేయడానికి. అతడు క్రొత్తగా వచ్చాడు. పైగా కుర్రతనం. అదే ఆలోచిస్తున్నా నన్నాడు వకీలు.

ఇదిగో యీ పదికాగితాలూ ఉంచండి. యస్. ఐ. తో నేను మాట్లాడను. మీరే అన్నీ చెయ్యాలి. భారంఅంతా మీదే అంటూ లేచాడు.

కడుపులో బెంగ తీరింది. జేబులూ-కడుపూ కూడా ఖాళీఅయ్యాయి. వర్ధనానికి కాఫీ హోటలుకు పోయి కడుపునిండించుకొన్నాడు. చల్లని నీళ్లు త్రాగాడు. హృదయ మన్నివిధాలా చల్లబడింది.

యజమానిరాకచూచి బండి కట్టాడు పాలేరు. యజమానికి తొందరలేదని నెమరు వేసుకొంటూ నడుస్తున్నాయి ఎద్లు. బండికుదుపులో వర్ధనం కునికిపాట్లు పడుతున్నాడు.

3

గోవర్ధనంబండి పొలాన ఆగి రాత్రి ఏడు గంటల కింటికి చేరింది. పట్టణంవెళ్లి పెద్దపెద్ద ఆఫీసర్లని-పటాలాన్ని కూడాతీసుకొనివస్తాడని నారాయుడి కుటుంబాన్ని లాక్కునిపోయి జైలులో పెట్టిస్తాడని గ్రామస్థులంతా అనుకొన్నారు. కాని వర్ధనం ఒక్కడే తిరిగిరావడం చూచి ఆశ్చర్యపోయారు. తమ గ్రామానికి-ముఖ్యంగా నారాయుడికి ముప్పు తప్పదని స్థిరపరుచుకొన్నారు.

బండి దిగి తిన్నగా ఇంటిలోకి వెళ్లి పోయాడు వర్ధనం. స్నానంచేసాడు. భోజనం చేస్తున్నాడు. భార్య రంగమ్మ ప్రశ్నించింది-ఏ మైనట్టు? మీరు పట్టణం వెళ్లి తుపాకులు ఫిరంగులు పట్టించుకొని పోలీసులని వెంటబెట్టుకొని వస్తున్నారని ఊళ్లో అంతా అనుకుంటున్నారు. అయినా అంతవర కెందుకు ?...

పెరుగు కలుపుకొంటూ వర్ధనం అట్టే భార్యకేసి చూచాడు. "నీ కెందుకూ యీ గొడవ? ఏదో చేస్తాము. ఆ దరిద్రుడికి నాతోనా విరోధం, స్పర్ధా ? చూపిస్తానుగా నా శక్తి నా బలం అన్నాడు గర్వంగా.

"ఎందుకు ? తప్పంతా మీరే చేశారు ఒకరిని శిక్షించాలని ?..."

"నాదా ? తప్పంతా నాదా !"

"అవును నారాయుడు తన పల్లంచేనికి నీరు పెట్టుకొంటున్నాడు. ఆదికాల్వ ప్రక్కనే ఉంది. న్యాయంగా అదే ముందు తడవాలి గదా అయినా మీరే కయ్యానికి వెళ్లారు. ఒక్కగంట ఆగితే ఏమీ లేదు-పట్టుదలకోసం చేతులారా మీరే ఇంతా తెచ్చిపెట్టుకొన్నారు.

గబగబా అన్నం తినివేసి లేచిపోయాడు. భార్యవాదానికి జవాబు నిజంగా చెప్పలేకపోయాడు, ఖండించలేకపోయాడు ఆడదానితో వాద మెందుకన్నట్లు-ఏమి చెప్పినా అర్థంచేసుకోలేదు స్త్రీ అన్నట్లు, సమాధానం ఏమీ చెప్పకుండానే లేచిపోయాడు.

వెంకటాపురం వెళ్లి ఏమిచేసుకువచ్చాడో తెలుసుకోవాలని ఆ గ్రామంలో అందరూ ప్రయత్నించారు. బండివాడిద్వారా ఏమీ భోగట్టా రాలేదు. నిజం తెలుసుకొనేదాకా ఎవ్వరికీ ఏమీ తోచడంలేదు. అందుకని రోజూలాగ చుట్టకోసమని ఒకడు - సవారీబండికని ఒకడు ఏదో వంకతో పదిమంది వర్ధనంఅరుగు మీదకి చేరారు.

ముందు లోకాభిరామాయణం జరిగింది. ఆ మాటల ధోరణిలోనే వర్ధనం తన ప్రతిభ - ముఖ్యంగా ధనవంతుని శక్తిసామర్థ్యాలు నలుగురికీ తెలియపరిచాడు. ధనవంతుని తిరస్కరించడమంటే రకరకాల బాధలు కష్టాలూ కోరి తెచ్చుకోవడమే నని చివరికి నిర్ధారించాడు.

రామన్న మామా, చూచావుగా ఇవ్వాళ ఉదయం జరిగిన చరిత్ర! ఎంత శక్తి ఉంటే నేమి చావు దప్పి బయటపడ్డాను. మీరందరూ సమయానికి రాబట్టిగాని వాడెంతకయినా తెగించి ఉండేవాడే. కాని కాలం......

"గోవర్ధనం లేచినవేళ అటువంటిది - అంతే. లేకపోతే ఎప్పుడైనా ఎవ్వడైనా నీ కెదురు చెప్పారా ? అయిందేదో అయింది. మేమంతా నారాయుడిని చీవాట్లు పెట్టాము."

"పాపం వాడి కెందుకు ? నన్నే తిట్టండి - అసమర్థుణ్ణి"......

"నువ్వసమర్థుడివా ? చాలు చాలూరుకో."

"కనుకనే అంత పరాభవం పొందికూడా ఇల్లా కూర్చున్నాను."

మారెయ్య స్పష్టవాది - ఉన్నదున్నట్లు మొగంమీద అనివేయడం అతని అలవాటు అన్నాడు - కాని వర్ధనం - నువ్వే ముందుగా తొందరపడ్డావోయి-డబ్బున్నవాడి నని అన్యాయంగా వెళ్లావు ఫలం......

తన తప్పు తన ఎదుట చెప్పే సాహసమా ? సహించలేకపోయాడు. ఆత్మాభిమానం యీ దెబ్బకు సహించలేకపోయింది.

"అవునోయి నేనూ అదే అంటున్నాను. ఫలం అనుభవించక తప్పుతుందా ? అప్పుడే ఏమయింది? రేప కల్లుండిలో ఉంది ఫలమంతా. తప్పుతుందా......

మారెయ్య యీ వెటకారం గ్రహించకపోలేదు. నిజంకోసం ఒకడి కెందుకు బ్రతిమాలాలి - బుజ్జగించాలి - కోపం వచ్చిందిగాని మెల్లమెల్లగానే అన్నాడు.

"డబ్బు ఏదైనా - ఎంతయినా చేయిస్తుందోయి! అక్రమంగా వాడిమీదికి వెళ్లి ఏదో ధర్మమూర్తిలా మాట్లాడుతున్నావు. ఏమిటి నువ్వు చేసేది ? చార్జి ఇస్తావు. కొట్టాడని కేసు పెడతావు. కోర్టు నీమాటే నమ్ముతుంది. కారణం నీ డబ్బును చూచి. నారాయుడిని శిక్షిస్తుంది. కాని ఒక్కసారి ఆలోచించి చూడు. నారాయుడు నిన్నెంత బ్రతిమాలాడు ఒక్కగంట ఆగమని - నీవు విన్నావా ? దభాలున బోదెలో ఉరికిపడ్డావు అన్యాయంకోసం. నీకే అంత ఆవేశ ముంటే న్యాయంకోసం నారాయుడి కుండదూ ?"

వర్ధనం రెచ్చిపోయాడు. యథార్థ - స్పష్టవాదం అతనికి వెగటుగా తోచింది. నిజంగా అందరూ తనను తిరస్కరిస్తూ ఉన్నట్లు - పైకిమాత్రం నీవాళ్లమేనని నటనచేస్తున్నట్లు గ్రహించాడు. అతనిలోని అహంభావం ఉద్రేకించింది.

"అవునోయి - మీరంతా నాకేదో పెద్ద పరాభవం - తలవంపులూ కలగచెయ్యాలని అనుకుంటున్నారు చెయ్యండి ఇంకా ఎంతవరకు చేస్తారో. నేను అన్నింటికీ సిద్ధపడేఉన్నాను అన్నాడు కోపంగా. కోపంచేత మాటలు తడబడుతూ ఉన్నాయి.

"ఏమిటో ఎందుకో అంత ఆగ్రహం ? నీవు తొందరపడ్డావు.ఆమాట నేనంటే అదీ నాతప్పా? నీ తప్పును తప్పనకూడదన్నమాట, దాన్ని ఒప్పుగానే భావించాలన్నమాట, మే మందరమున్నూ. ఎందుకని? నీడబ్బును చూచా ?......అంతేనా 'సరే ఓపిక పట్టండి నాల్గురోజులు. ఎవరు తప్పు చేశారో అర్థమవుతుందిగా? అన్నాడు. మీ రేమి చేసినా నా కుండా అనేభావంతో.

మధ్యను మా కా బెదిరింపు? నీ డబ్బును చూచి ఆశించి మేము నిన్నాశ్రయించడం లేదు. ఆశ్రయించినా నీ వెంత ఉదారుడివో మే మెరుగకపోనూ లేదు. నీకు బోలెడాస్తి ఉంది నాల్గు పూటలు తిను. మాకు లేదు ఒక్క పూటే తింటాము. కాని గౌరవంలో ఆత్మాభిమానంలో నీతో సమానులమే. ఇంకా కొంచెం ఎక్కువే అనుకో. నీ కున్నన్ని కోరికలు మాకు లేనేలేవు. అందుకని నీ ఆత్మకంటె మా ఆత్మే ఎన్నోరెట్లు పవిత్రంగా ఉంటుంది. ఇంక యీచిన్నిచిన్ని ఇబ్బందలా మా కలవాటే. మమ్మల్ని నీ వేమీ చెయ్యలేవు ఎప్పుడూను.

"గొప్పవాడివి. మహాపుత్రుడవి. రేపు నారాయుడి అవస్థచూచి, అప్పుడైనా......

"విను ఆఖరిమాట. నారాయుడి కేదైనా అపకారం నీవల్ల జరిగిందీ అంటే మేము సహించము. ఎంతవరకైనా తెగిస్తాము న్యాయంకోసం. ఇది మాత్రం జ్ఞాపకముంచుకో - అన్నాడు పెద్దగొంతుకతో మారెయ్య.

అక్కడ ఉన్నవాళ్ళందరూ మారెయ్యని శాంతింపజేసి అక్కడినుంచి పంపించివేశారు. నాల్గురోజులలో ఏదో ఆశ్చర్య - భయంకర విపత్తులు జరిగిపోతాయని అంతా నిశ్చయించుకొన్నారు.

ఈ రెండవ పరాభవం గోవర్ధనాన్ని ఉన్మత్తుని జేసి వేసింది. ప్రొద్దుటి అవమానం ఇప్పుడు దుస్థాయి కందింది. పెద్దపెద్దకేకలు పెడుతున్నాడు. తిడుతున్నాడు. వానిమాట కెదు రాడలేక-ఎదురు చెప్పి నిష్ఠూరం తెచ్చుకోవడాని కిష్టపడక అంతా అక్కడనుంచి వెళ్ళిపోయారు.

మారెయ్య న్యాయవాదిత్వం నారాయుడి కృత్యంకన్నా ఎక్కువగా బాధించింది వర్ధనాన్ని. ఇంట్లో పెండ్లాము, ఇరుగుపొరుగున స్త్రీలు తన వెంతో చులకనగా చూస్తున్నారని భావించాడు. ఇటువంటి కంటకాలని ఏరి కాల్చివేసి - బూడిదచేసి తనమార్గం - తన పలుకుబడి తన రాజసం నిలబెట్టుకోవాలని, అంతవరకు నిద్రాహారాలు - నిస్తులభోగాలు లెక్కచెయ్యకూడదని ప్రతిజ్ఞ చేసుకొన్నాడు. (సశేషం)

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము. నిశ్శక్తి. నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.
పి. సి. ఏ. & కంపెని. పెరిదేపి-నెల్లూరు జిల్లా
బ్రాంచి : 7 సీను మొదలివీధి. మద్రాసు.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

గనోక్యూర్
అన్ని సెగలను గంటలలో కుదురును
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

కథానిక:

అడ్డగట్టు

'శ్రీ తటవర్తి'

(గతసంచిక తరువాయి)

౪

ఆ రాత్రి వర్ధనానికి నిద్రే పట్టలేదు. ఆగ్రహం, ఆవేదన, ఆందోళనతో రాత్రి వేగించాడు. అతని ప్రకృతి రంగమ్మకు బాగా తెలుసు. బంధువులలో స్నేహితులలో కూడా తన దర్జా చూపించాలని ఎదుటివాళ్లకు కొప్పి కలుగుతుందేమో అనియైనా తలచకుండా ఆత్మాతిశయం వర్ణించుకుంటూఉండే వర్ధనం హృదయం ఆమె బాగా ఎరుగు. భర్తకెన్నివిధాలో చెప్పిచూచింది. ఇటువంటి ప్రవర్తన గౌరవానికి బదులుగా ఆ గౌరవం మేలుకు బదులుగా కీడు సంపాదించిపెడుతుందని. అల్లాగ కాకుండా అందరితో ప్రేమగా కలిసికట్టుగా నడుచుకోవడం నేర్చుకోవాలని బోధించింది. కాని లాభం లేకపోయింది. నేటి విషయంలోకూడా భర్తదే తప్పని ఆమె ఎరుగును. కనుకనే పెన్మిటిని వెనక వేసుకురాలేకపోయింది ఆయన ఉద్దేశ్యంతో సహకరించలేకపోయింది. భర్త తనతో మనస్సువిప్పి మాట్లాడనప్పుడు తానెందుకు పూనుకోవాలని ఊరకుంది. మగడిని మళ్లీ ఏమీ ప్రశ్నించలేదీ విషయంలో—

ఆ పగలు వర్ధనం ఇంటిలోనుంచి కదలనే లేదు. ఏదో అదోవిధంగా - మందు తిన్నవాడిలాగ ఆలోచనతో - అవమానం భరించలేక మంచంమీదే పడుండిఉన్నాడు.

ఆ పగ లెవ్వరో ఇద్దరు ముగ్గురు సొమ్ము బదులడగడానికి నలుగురైదుగురు పుచ్చుకొన్న బాకీ తీర్చుకోడానికి వర్ధనమింటికి వచ్చారు. ఇంట్లో లేడని చెప్పించాడు.

రాత్రి పండ్రెండు గంటలు దాటింది. నాల్గుమూలలా గాఢాంధకారం. జంగమస్థావరాలన్నీ మైమరచి నిద్రిస్తున్నాయి. కడుపుమంటచేత ఘూకజాతికిమాత్రం నిద్ర లేదు.

తెల్లవారింది. రాత్రిఅంతా నిద్రలేదు గోవర్ధనానికి. ఎప్పుడు పట్టిందోగాని ఉదయం ఆరు గంటలైనా ఇంకా నిద్రపోతున్నాడు. రంగమ్మ లేచింది మామూలుగా. దొడ్డితలుపూ భర్తపడకగదితలుపూ తెరచిఉన్నాయి. కంగారుపడింది. భర్తను లేపింది. ఉలిక్కిపడి లేచాడు వర్ధనం. ఇనప్పెట్టె చూచాడు. మాయబడే ఉంది. అద్దాలబీరువామాత్రం బ్రద్దలు కొట్టబడిఉంది. పగలు ధరించిన వస్తువులన్నీ రాత్రి ఆ బీరువాలోనే భద్రపరచడం రంగమ్మ కలవాటు. నిన్న రాత్రి అల్లాగే చేసింది. తాళంచేతుల గుత్తి పరుపుక్రిందే ఉన్నది. బీరువా బ్రద్దలుకొట్టి వస్తువులు దోచుకుపోయారు. అన్ని వస్తువులు చూచుకొన్నారు. ఒక్క కాసులపేరుమాత్రం లేదు. మిగిలిన వేవీ దొంగలు పట్టుకొని వెళ్లలేదు.

ఇంటిదాసీ - చిన్న పాలేరూ వచ్చారు. ఊరంతా ఈ చోరీసంగతి విని వర్ధనమింటికి పరుగెత్తుకువచ్చారు. మారెయ్య రామన్న నారాయుడు వచ్చారు. గ్రామమునసబు పోలీసుకు బకీరు వ్రాసిపంపాడు.

ఇదేదో విచిత్రమైన దొంగతనంలాగ కనిపించింది అందరికి. మువ్వలవడ్డాణం, నాల్గుపేటల గొలుసు, కంటెవంకీలు ఇంకా ఎన్నో ఉన్నాయి. అన్నీ వదిలిపెట్టి ఒక్క కాసులపేరే పట్టుకుపోవడంలో ఏదో విచిత్రంఉంది. ఊహారచనలు, వాదప్రతివాదాలు జరుగుతున్నాయి.

నారాయుడు—మునసబుగారూ అన్నీ వదిలిపెట్టి ఒక్క కాసుల పేరే పట్టుకుపోవడం వింతగా ఉందండి అన్నాడు.

మారెయ్య—అన్నీ కాజెయ్యాలనే వచ్చాడు. ఎవరో లేచారని కంగారుపడి పారిపోయి ఉంటాడు.

రామన్న—ఎంత సాహసం. ఇనప్పెట్టెకన్నగట్టి కొంపలోకి ఎల్లా దూరగలిగాడో! తలుపెల్లా తెరిచాడో! గోవర్ధనం, రాత్రి గదితలుపు వేసుకో లేదూ? అన్నాడు.

వర్ధనం—ఏమో నాకంత జ్ఞాపకంలేదు. గాలి లేదని యీ వసారాలో చాలాసేపు పడుకొన్నాను.

నారాయుడు—అప్పుడే గదిలోకి దూరాడు.

వర్ధనం—మా మెత్తదనం బాగా గుర్తించారు మా ప్రాణాలు కూడా పుచ్చుకొంటేనేగాని వదలరు. అయినా ఏమి చేస్తాము! మా కర్మ. అన్నాడు నీరసంగా.

మారెయ్య ఏదో అనబోయాడు. ఇట్టే మరచిపోయాడు. తల బ్రద్దలు కొట్టుకొన్నా జ్ఞప్తికి రాలేదు. ఆ మాటకోసమే ఆలోచిస్తున్నాడు.

నారాయుడు—మన గ్రామంలో, నాకు జ్ఞానంవచ్చినతరువాత ఎక్కడా దొంగతనమే ఎరుగము. పూరింటిలోని పూతికపుల్లకూడా పోయి ఉండలేదు. మరి ఇప్పుడిది ఎల్లాగ జరిగిందో కాని—

ఇది తన కింకో గట్టి పరాభవ మనుకొన్నాడు వర్ధనం. తన చేతగానితనాని కిదొక నిదర్శన మనుకొన్నాడు నిష్ప్రభమైపోయింది వర్ధనం ముఖం

పోలీసులు వస్తారు. వాళ్లకి భోజనాలు కాఫీలుఏర్పాటుకోసం లోపలికి వెళ్లాడు వర్ధనం. అక్కడ కూడా రంగమ్మచుట్టూ గ్రామంలోని ఆడవాళ్లందరూ ప్రోగుపడి యీ చోరీగురించే విమర్శిస్తున్నారు. వర్ధనంరాక చూచి అంతా తప్పుకోబోతూ ఉంటే రంగమ్మే లేచి ఇవతలి వసారాలోకి భర్త కెదురుగా వచ్చింది.

"పోలీసురిపోర్టు చేసాము. వాళ్లు వస్తారు. కాస్త వాళ్లకి భోజనాలు వగైరా."

"సరేకాని పోలీసురిపోర్టెందుకు? కాసుల పేరు పోతేపోయింది. పోలీసూవద్దూ రిపోర్టూవద్దూ ఇంకెక్కడైనా పెట్టి బీరువాలో పెట్టాననుకొన్నానేమో ఇంకా వెదుకుదాము."

"రాత్రి నువ్వా బీరువాలో పెట్టడం నేను స్పష్టంగా చూచాను. ఇప్పుడు రిపోర్టు చెయ్యకుండా ఊరుకొన్నామంటే రోజూ మన ఇంటిలో దొంగతనమే. ఒక్క చెంబూ కూడా మనకు దక్కదు."

"అల్లా గెన్నటికీ కాదు. మన గ్రామం మంచి కట్టుబాటులో సంఘీభావంతో ఉంది. మన గ్రామస్తులు పోకిరులు, తుంటరులు, జూదరులు కారు. మీ రెన్ని చెప్పండి. రిపోర్టుమాత్రం చెయ్యొద్దు. నా వస్తువు నాకు దొరికి పోతుందని నా మనస్సు చెప్తూంది."

"దొరక దని ఇంకాపోతా యని తగిన రక్షణ చూడమకో అని నా మనస్సు చెప్తూంది. పోలీసులకి రిపోర్టు పంపేసాము వాళ్లు వచ్చితీరుతారు. వాళ్ల భోజనం మన ఇంటిలోనే ....."

"సరే భోజనాని కేమిలెండి. వస్తారు. తిని పోతారు. కాని వాళ్లతో — పోయిన వస్తువు దొరికిందని. ఇంక కేసనవసర మని చెప్పి వేయండి.

ఈ చివరిమాటలు వినిపించుకోకుండా వెళ్లిపోతూడు వర్ధనం. ఇంకా వీధిలో జనం అంతా అల్లాగే కూర్చుని ఉన్నారు ఎవ్వరికి ఆకలే లేదు. వర్ధనంఇంటిలో దొంగతనం వారిని చాలా బాధపెట్టింది. మొన్నటిరోజున ఆ ఘట్టం జరగడం ఇప్పుడీ దొంగతనం !......

౫

తొమ్మిదిగంటలప్రొద్దెక్కేటప్పటికి వెంకటాపురంనుంచి పోలీసుసబిన్సపెక్టరు నాయుడుగారు ఇద్దరు జవానులతో వచ్చారు. మునసబు-గ్రామస్తులందరూ లేచి దండంపెట్టారు. వర్ధనం స్వాగతంచెప్పాడు. వీధిఅరుగుమీద పడకకుర్చీలో కూర్చున్నాడు ఇన్సపెక్టరు. అరుగుక్రింద పడిమీద కూర్చుని బీడీ కాల్చుకుంటున్నారు జవానులు.

గ్రామంలోని పిల్లలు ఈ ఎర్రటోపీలను చూచి భయంచేత దూరంగా నిలబడి ఏవేవో అనుకుంటున్నారు.

వర్ధనంనౌకరు కాఫీ తెచ్చి యిచ్చాడు నాయుడుగారికి. కాఫీ త్రాగి సిగరెట్టంటించాడు సబిన్సపెక్టరు.

"అయితే మునసబుగారూ, ఒకసారి లోపలికి వెళ్లి ఆ గది- ఆ బీరువా చూద్దాము అంటూ లేచాడు. వర్ధనం, మున్సబులుమాత్రం కూడా వెళ్లారు. మిగిలినవారందరూ అరుగుమీదే కూర్చున్నారు. పని ఉన్నదంటూ నారాయుడు - మారెయ్య వెళ్లిపోయారు.

బీరువాఅద్దంతలుపు బ్రద్దలు కొట్టబడిఉంది. గది తలుపూ, దొడ్డి పెరటితలుపూ చూచాడు ఇనస్పెక్టరు. వర్ధనంతో మీ దాసీలని, పాలేళ్లని, నౌకర్లని పిలిపించమన్నాడు.

వాళ్లు అటువంటివాళ్లు కారని వాళ్లమీద ఏ అనుమానం లేదని నొక్కి చెప్పాడు వర్ధనం.

"అయితే ఇంకెవ్వరి మీద అనుమానం ?—" అన్నాడు మళ్లీ సిగరెట్టు అంటించుతూ.

వర్ధనం చెప్పడానికనుమానించాడు ప్రక్కనే మునసబున్నాడని. అదిగ్రహించి ప్రక్కవసారాలోకి వెళ్లారు వర్ధనం నాయుడున్ను.

"ఇన్సపెక్టరుగారూ ఇది పెద్దకుమ్మక్కుతో, సాహసంతో జరిగించబడింది. దీనికి కొంచెం ఉపోద్ఘాతం చెప్పవలసిఉంది. అంటూ మొన్నటి చరిత్ర మంతా చెప్పి ఫలానావాళు ఈ పని చేసి ఉంటారని ఫలానావాళ్లు మద్దత్తు చేసి ఉంటారని అన్నాడు.

"సరే మీ మాటచొప్పున మేమెంక్వయిరీ చెయ్యాలి అంటూ లేచాడు వర్ధనం, మునసబులతో కలిసి బయలుదేరాడు. ఎక్కడికా అని ఎల్లరూ వెంబడించారు.

నారాయుడు బీదవాడు. ఇల్లూ బీదదే. తండ్రితాతలు గడించియిచ్చిన ఎకరంనేలా అతని కుటుంబానికి జీవనాధారం. గౌరవం అభిమానం పోగొట్టుకోకుండా పోషించుకుంటూ వస్తున్నాడు కుటుంబాన్ని. భార్య నల్గురు బిడ్డలు అతని మొత్తం పరివారం. సంతోషంతో సంతృప్తితో శాంతంగా జీవితం గడుపుతున్నాడు.

వర్ధనంఇంటిదగ్గరనుంచి తిరిగి వచ్చాడు నారాయుడు. ఈ చౌర్యం అతని కందరికంటె బాధ కలిగిస్తోంది మొన్న అనవసరంగా వర్ధనంతో వివాద. నేడు ఆ పెద్దకొంపలో దొంగతనం జరగడం అతని కేమో గుండె అదురుగా ఉంది.

ఆవుపాలు పిండుతున్నాడు నారాయుడు. లేగదూడను భార్య లాగిపట్టుకొని ప్రక్కనే నిలబడిఉంది. ఇంతలో పోలీసులు గ్రామస్తులు అంతా తమ ఇంటివైపు, ఇంటికే రావడం చూచి పట్టుకొన్న దూడ నట్టే వదిలివేసి లోనికి పరుగెత్తింది నారాయుడి భార్య. అమాంతంగా దూడ కలియబడడంలో పరాకుగాఉన్న నారాయుడి చేతిలోని పాలచెంబు క్రింద పడిపోయింది. సిండిన పాలన్నీ మట్టిగలిసిపోయాయి.

పైకి తలఎత్తి చూచాడు నారాయుడు. భార్య అక్కడ లేదు. కాని సబిన్సపెక్టరు, జవానులు, మున్సబు, వర్ధనం ఇంకా గ్రామస్తులు సాక్షాత్కరించారు.

విస్తుపోయాడు నారాయుడు. హృదయం మేనూ వణికింది. ఏమనాలో కూడా తెలియ లేదు. నోటివెంట మాట ఊడిరావడంలేదు. సబిన్సపెక్టరుకఠోరస్వరం అతన్ని మేల్కొల్పింది.

"నీ యిల్లు సోదా చెయ్యాలి" అన్నాడిన స్పెక్టరు.

అందరికే కోపం, భయం, ఆశ్చర్యం ఒక్కసారిగా పుట్టాయి గ్రామమంతటికీ ఉత్తముడూ సజ్జనుడూ అయిన నారాయుడు నేరస్థుడా! అభూతకల్పన, మోసం, వంచన! మొన్నటి పరాభవం ఈవిధంగా చల్లార్చుకొంటున్నాడు వర్ధనం. ఇది అందరూ గ్రహించారు.

ఇంతవరకూ వచ్చింది పరిస్థితి ఇంక ఊరుకో కూడదని నారాయుడి తరపుననుండి అన్నింటికీ ఒడిగట్టాలని ఎంచారు ఆ గ్రామస్తులంతా. ఇంతదాకా వర్ధనంమీద ఏ కొంచెమో ఉన్న తమ భక్తి, ఆదరం చెడింది. వర్ధనంచేతే తమ భావపరివర్తనకు కారణమని ఎవ్వరో ఏదో చెప్పబోతూ ఉంటే మునసబు వాళ్ల నెవరిని మాట్లాడనీయలేదు. మునసబు కూడా నారాయుడిపవిత్రవర్తనం ఎరుగు. కనుకనే నారాయుడూ! ఆ పోయిన వస్తువు నీ యింట్లో ఉందని అనుమానించారు పోలీసువారు. చూచుకోనియ్యి. నీ కేమీ భయం లేదన్నాడు. తన హోదా ఉద్యోగంబట్టి నారాయుడియందుండే తన ప్రేమతోను.

నారాయుడేమీ జవాబియ్యలేదు స్థాణువులాగ అక్కడే నిలబడియున్నాడు

నారాయుడి ఇంటిలోకి వెళ్లారినస్పెక్టరూ

(17 వ పేజీ చూడుడు)

దినమంతా పరిశుభ్రంగా ఉండేందుకు

యశ్వంత్ చందనసబ్బు

ఉపయోగించండి

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: ఎ. ఆర్. కాసికర్ అండ్ కో.,

39, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

అడ్డగట్టు

(11-వ పేజీ తరువాయి)

వానలూను. తాళంలేని ట్రంకుపెట్టె బంధులు తీని మానుపెట్టె గూళ్లూ వెదికారు. నులకమంచం కిందా కుండలలోనూ వెదికిచూచారు. కాని ఆ వస్తు వెక్కడా కనిపించలేదు. తిరిగి వచ్చారు బయటికి పోలీసులు. నారాయుడూ! ఆ వస్తువెచ్చట దాచావో చెప్పు అని గద్దించాడు సబిన్సుపెక్టరు.

నారాయుడింకా మ్రాన్పడి రిచ్చపాటులోనే ఉన్నాడు. సబిన్సుపెక్టరుమాట అతనికి వినపడనే లేదు. అందుచేత జవాబే చెప్పలేదు.

తొందరపని ఉండి పొలం వెడుతున్న మాలెయ్య పోలీసులు నారాయుడింటికి వెళ్లారని తెలిసి పరుగెత్తుకువచ్చాడక్కడికి-సబిన్సుపెక్టరు ప్రశ్న మాలెయ్య విన్నాడు.

"బాబూ, మీ రధికారులు, చదువుకొన్నవారు, ఇల్లంతా వెదికిచూచారు. తెస్తే ఇంటిలోనే ఉంటుంది. ఇంకా వెదకండి. వాడినడుగుతే ఏమి చెప్తాడు పాపం? అన్నాడు.

అతని మాటలోని వ్యంగ్యం గ్రహించి నారాయుడు మండిపడ్డాడు. ఏదో అనబోతూ ఉంటే మున్సబు శాంతివాక్కులతో ఉపశమింపజేశాడు. "ఇన్సుపెక్టరుగారూ వాడితో నేమి? చదువుసభ్యత ఎరుగని మూర్ఖుడు. పల్లెటూరివాడు. కాని మీ కనుమాన మెల్లాగ కలిగిందో కాని యీ నారాయు డంత పని చేసాడంటే నేనే కాదు యీ గ్రామంలో ఎవ్వరూ నమ్మరు. అతని నిర్దోషిత్వానికి మేమంతా పూచీ ఇస్తాము..."

"సరే మీరు చెప్పింది నిజమే కావచ్చు. కాని మా విధి మేము చేయవలసిందే" అని అంటూ ప్రక్కనే ఉన్న అవులపాకలోకి వెళ్లాడు సబిన్సుపెక్టరు. ఒక మూల పిడకలు, చిట్టుసంచి పైన తాటాకుగొడుగు బోర్లించి ఉంది. గొడుగు కాలితో గెంటివేసాడు. పిడకలన్నీ చేతిలోని బెత్తంతో కదిపి చూచాడు. చూరులో, పెండెలలో నిదానించిచూచాడు. చివరకి చిట్టుసంచి జిమ్మరించాడు. అందులోనుంచి పడింది కాసులపేరు.

కాసులపేరు చేతితో పట్టుకొని పాకలోనుంచి వచ్చాడు సబిన్సుపెక్టరు.

అక్కడి జనమంతా కాసులపేరు ఇనస్పెక్టరు గారి చేతిలో చూచారు. ప్రాణం నోట్లోకి వచ్చినట్లయింది. నారాయుడు, మాలెయ్యల ముఖాలు వెలవెలపోతున్నాయి. ఇంతవరకూ వర్ధనం ఏమీ మాట్లాడనే లేదు. కాసులపేరు చూడగానే— "పైకి అంతా పెద్దమనుష్యులే కబుర్లలో అందరూ సజ్జనులే! ఆచరణలో హృదయంలో మాత్రం......" మిగిలింది సబిన్సుపెకరు పూర్తిచేసాడు.

"అంతా కళ్మలమే. తెల్లటి మనసులలో రాక్షసులు, నవ్వుతూ ఉన్న మొగాలలో రక్తపాయులు ఉంటారు. మున్సబుగారూ! పాపం మీరంతా పూచీపడ్డారే. ఇదిగో పోయినవస్తువు మీరంతా అనుకొనే పెద్దమనిషిగోశాలలోనే దొరికింది. ఏమంటారు?" అంటూ హేళనగా నవ్వాడు.

మున్సబుకూడా దిగ్భ్రమచెందాడు. ఏమీ మాట్లాడలేకపోయాడు. మాలెయ్యప్రభృతులు తెల్లబోయి మౌనముద్రదాల్చారు.

నిశ్చేష్టుడై నిలిచియున్న నారాయుడికి జవానులు అరదండాలు తగిలించారు. తీసుకుపోయారు. యజమానికి వచ్చిన అవస్థ చూచి భార్య గొల్లుమంది. విచారస్వరంతో ఆవు అంబే అంటూ అరచింది.

౬

నారాయుడిని తీసుకొని వెంకటాపురం వెళ్లిపోయారు పోలీసులు. ఓ గంట ఆగి గోవర్ధనం కూడా వెంకటాపురం వెళ్లాడు. గ్రామస్థులంతా మునసబింటివద్దకు చేరారు. ఆ పూట ఆ గ్రామంలో ఎవ్వరూ పొలం వెళ్లలేదు, భోజనం చెయ్యలేదు.

ఇదంతా వర్ధనం చేసిన పన్నాగమే. మొన్నటి విద్వేషం యీవిధంగా సాధించాడని అందరూ అనుకొన్నారు. అందరికి ఇదివరలో వర్ధనంమీద ఉండే కాస్త భక్తి, గౌరవం ఇప్పుడు నశించాయి. అతని అన్యాయవర్తనం, ఆత్మాతిశయమూ అందరూ తెలుసుకొన్నారు. ఎల్లాగయినా నారాయుడిని విడిపించి తీసుకురావాలని - ఇటువంటిపను లెప్పుడూ చెయ్యకుండా వర్ధనానికి పాఠం నేర్పాలని అంతా నిశ్చయించుకొన్నారు. కాని ఇందుకు డబ్బు కావాలి. న్యాయం, ధర్మం అంటూ చేతులుకట్టుకొని కూర్చుంటే పని జరగదు. గ్రామములోని అందరి ఆస్తి ప్రోగుచేసినా వర్ధనంతో పోటీ చెయ్యలేము. అయినా మన ప్రయత్నం మనం చెయ్యాలిగదా అన్నాడు మునసబు. మాలెయ్య గబగబా ఇంటికి పరుగెత్తుకొని వెళ్లి పెళ్లాం రెండుపుస్తెలూ పట్టుకువచ్చాడు. "మునసబూ, మనలో ధర్మం, దైవం, న్యాయం ఉంది. ఇదిగో నా చందా అంటూ రెండు పుస్తెలూ మునసబుచేతిలో పెట్టాడు. అందరూ చందాలు వేస్తున్నారు. కొన్ని వందలు వసూలయ్యాయి.

నారాయుడిని విడిపించుకునివచ్చిందాకా అన్నం, నీరు ముట్టుకోకూడదని అంతా ప్రతిజ్ఞ చేసుకొన్నారు. ఈ విషయంలో కావలసినవన్నీ చెయ్యడానికి మునసబుకి సర్వాధికారం ఇచ్చారు. వెంకటాపురం వెళ్లడానికందరూ సిద్ధమయ్యారు. సంగతి అంతా రంగమ్మకు తెలిసింది. నారాయుడు నిర్దోషి అని ఆమెమనస్సు గట్టిగా చెప్తోంది. అయితే మరి ఆ వస్తువు నారాయుడి ఇంటిలోనే దొరికిందే?

బాగా తర్కించింది. ఆమె కొక ఆలోచన తట్టింది. స్థిరపరచుకొంది.

భర్త వెంకటాపురం వెళ్లాడని తెలిసింది రంగమ్మకి. పనిమనిషిచేత భోజనం పట్టించుకొని దొడ్డిగుమ్మందారిని ఆ ఎండలో నారాయుడి ఇంటికి వెళ్లింది. ఎవరో ఇద్దరుముగ్గురు ఆడవాళ్లు అక్కడ ఉన్నారు. బలవంతపెట్టి భోజనం చేయించింది. నారాయుడి భార్య, పిల్లలు తిన్నారు. మెల్లగా రంగమ్మ, "అమ్మా నీకు వచ్చిన యీ ఆపత్తుకు నేనే కారణం. నా కాసులపేరు పోవడంవల్లే నీకూ నీ భర్తకూ యీ అవస్థ వచ్చింది. నీభర్త సేమంగా నీ యింటికి వస్తాడు. విచారించకు మని ఓదార్చింది, కౌగలించుకొంది. నీ కేమీ బెంగ, భయం వద్దు అని చాలాసేపక్కడ కూర్చుని ఇంటికి వచ్చివేసింది.

ఇంటికి తిరిగివచ్చింది రంగమ్మ. భర్త ఇంకా రాలేదు. ఆమెకు అనేకభావాలు కలుగుతున్నాయి. వాటిని కార్యరూపంలోకి తీసుకురావడ మెల్లాగ అని ఆమె పరిపరివిధాల యోచించింది. తన మగని అహంభావం, గర్వం తగ్గాలి. తోటిమానవులతో సోదరభావంతో ప్రవర్తించేట్లుగా చెయ్యాలంటే ఏది దారి?

సాయంత్రమయింది. రాత్రి ఎన్మిదిగంటలు దాటినతర్వాత వర్ధనం ఇంటికి తిరిగివచ్చాడు. భోజనంచేసి పడుకున్నాడు.

తనతో భర్త ఏమీ మాట్లాడలేదు. రంగమ్మ కెల్లాగో ఉంది. భోజనంచేసి భర్త పడుకొన్న గదిలోకి వెళ్లి చూచింది. మంచంమీద పడుకొని చుట్ట కాలుస్తూ ఉన్నాడు వర్ధనం. తనే పలకరించింది దగ్గరగా కుర్చీ మీద కూర్చుని.

"అయితే నారాయుడిని ఏమి చేయించినట్లు? రిమాండులో పెట్టారా?

"ఊఁ" అన్నాడు ఈ అనవసరప్రసంగం నీ కెందుకన్నట్లు."

"కాని. నా కో సందేహం కలుగుతోంది..."

"ఒక్కటేం కాదు నూటొక్కటి కలుగుతాయి నీకు."

"మీ మనస్సు సరిగ్గా లేదని నాకు తెలుసు. అయినా నా అనుమానం తీర్చాలి."

"ఏమి టది"

"కాసులపేరు నారాయుడే దొంగిలించాడని మీరు నమ్ముతున్నారా?"

నేనే కాదు. ప్రపంచమంతా. చోరీ వస్తువతని ఇంటిలోనే దొరికింది. ఇంకా సందేహ మెందుకు? అంటూ లేచి కూర్చున్నాడు."

"అపహరించిన ఆభరణం తనయింటిలోనే దాచుకొంటాడా ఎవ్వడేనా తెల్వితక్కువగా?"

"ఎందుకు కాకూడదు? తానెంతో మంచివాడని అంతా ఎరుగుదురు గనుక తనయింటి కెవ్వడు వచ్చి పరీక్షిస్తారనీ అనుకొన్నాడు."

"మొన్నటి ఘటన తరువాతకూడా?"

దుండగీళ్లకి భయం, భక్తినా? మీ కెన్ని చెప్పండి. నేను నమ్మను.

"నే నింక చెప్పనే చెప్పను. నువ్వు నమ్మనూ ద్దు."

"కిట్టనివాళ్లు అతన్ని వంచించడానికి—"

"అర్థంలేని నీ ప్రసంగం కట్టిపెట్టు. లౌకికవ్యవహారాలు లక్ష ఉంటాయి. ఆడదానికన్నీ ఎల్లా అర్థమవుతాయి? అన్నాడా ప్రసంగమంతటితో మాన్పించాలని."

"అన్యాయంగా ఒకవ్యక్తి బాధపడుతూ ఉంటే చూచి ఊరుకోవడం మానవధర్మం కాదు. ఆ నిర్దోషిఆత్మ ఎంత ఘోషిస్తోందో, ఆ తాపం అందరికీ కీడు తెచ్చిపెడుతుంది. అమంగళం, అనర్థం కలిగిస్తుంది. ఎందుచేతనో నా హృదయం చాలా బాధపడుతూ ఉంది. నామాట వినండి. అతని మీది కేసు తీసివేయండి. అన్యాయంకోసం పట్టుదల వహించేవాళ్లున్నారంటే న్యాయం - సత్యంకోసం అన్నింటికీ తెగించేవాళ్లూ లేకపోరు. గ్రామమంతా అతని పక్షం - నారాయుడికి శిక్షపడినా మనకు వచ్చేలాభం కన్న నష్టమే ఎక్కువగా ఉంటుంది. మన మింకీ ఊళ్లో కాపురం చెయ్యనేలేము. ఆలోచించండి. ఆత్మనాశనం కోరితెచ్చుకొనే ప్రవృత్తి మంచిది కాదు.

"వెళ్లు నాకు నిద్ర వస్తోందన్నాడు ఆమె మాటలకు సమాధానం చెప్పలేక - ఆమెచెప్పినట్లు నడుచుకోడానికి ఇష్టమూ లేక. "వెళ్లిపోతాను. కాని మా క్షేమంకోసం - మా సుఖంకోసం మీకూ-అల్లాగే మీ కుశలం-మీ గౌరవంకోసం నాకూ కర్తవ్యం ఉందని మరచిపోకండి - ఎవళ్ల కర్తవ్యం వాళ్లు - అంటూ వెళ్లిపోయింది. భార్యమాటలు గోవర్ధనం అంతగా పట్టించుకోలేదు. ఏదో ఆలోచిస్తూ నిద్రపోయాడు.

వారంరోజులైంది. గ్రామస్థులంతా నారాయుడిని జామీనుమీద విడుదల చేయించి తీసుకురావాలని విశ్వప్రయత్నం చేశారు. కాని లాభంలేక పోయింది. కారణం? వర్ధనం పట్టుదల - పట్టుదలకంటె ఎక్కువగా అతని ధనబలం. తనకున్న అపారశక్తిసామర్థ్యాలూ ఆఫీసర్లలో తనకున్న పలుకుబడీ ఎంత గొప్పవో చూపించాడు వర్ధనం గ్రామస్థులందరికీ. గ్రామస్థుల మాట విన్నవాడే లేడు. వాళ్ల ప్రయత్నాలొక్కటీ ఫలించలేదు. ఆఫీసర్లందరూ గోవర్ధనానికి దగ్గరిచుట్టాలే. గోవర్ధనానికి కాదు; అతని విత్తానికి. చంద్రగుప్తుడు - అశోకుడినాటి భారతదేశం కాదు. నైతికంగా భావపరివర్తనం జరగనంతవరకు న్యాయం ధర్మం గగనకుసుమాలే అనుకొన్నారు గ్రామస్థులంతా.

ముద్దాయితరఫు ప్లీడరు గట్టివాడే - గట్టిగానే వాదించాడు. వస్తువుతో పట్టుబడ్డ అపరాధి విషయంలో మొదటి రోజునే ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చాడు జడ్జి. దానికే యథార్థవాదం - యుక్తివాదం మార్చు తేలేకపోయింది. రంగస్వామి, వర్ధనం, అనుభవం చాలని లేతవయస్సుగల సబిన్సుపెక్టరూ కృతకార్యులయ్యారు. వాళ్ల ప్రజ్ఞ బాగా రాణించింది.

గ్రామస్థులందరికీ నిరుత్సాహం అధైర్యం కలిగింది. న్యాయదేవతను పట్టుకొని బండకత్తితో - వెండికత్తితో మెడ తరిగిస్తూ వేదానికి పైకి మాత్రం శిష్టస్మృతులలోని సూత్రాలు బంగారుసూత్రాలు చుట్టబెట్టుతూ ఉండడం మాలెయ్య ప్రభృతులు స్పష్టంగా చూచారు. కాని ఎవరేమి చేస్తారు? గతాశులై - హతోత్సాహులై చ్యుతధైర్యులై - ఎదురు చూస్తున్నారు తీర్పుకోసం.

11 గంటలయింది. వర్ధనంవకీలు రంగస్వామి సబిన్సుపెక్టరు నాయుడు ఒక ప్రక్క కూర్చున్నారు. వాళ్ల నేత్రాలలో గర్వం, మదం, సంతోషం నిండి ఉన్నాయి. ఒక ప్రక్కగా ప్రేక్షకలోకం వ్యథితహృదయంతో - మినుకు మినుకు మంటూ ఉన్న ఆశాకిరణంతో కూర్చుని ఉంది. బోనులో చిన్నబుచ్చుకున్న మొగంతో నారాయుడు నిలబడి ఉన్నాడు.

జడ్జి తీర్పు చదువుతున్నాడు. అందరి చెవులు కన్నులయ్యాయి. కన్నులు చెవులయ్యాయి.

"నారాయుడు మహాసాహసికుడు; పట్టుదల గలవాడు. అర్ధరాత్రివేళ ఒక సంపన్నగృహస్థు ఇంటిలో దూరి చౌర్యం చేశాడు కనుక దోషి."

వీధిలో గుర్రంబండి ఆగినచప్పుడు. అంతా ఆవంకకు చూచారు. ఎవ్వరో ఒక వ్యక్తి గబగబా నడిచి జడ్జీపీఠాన్ని సమీపించాడు. జడ్జి ఇంకా చదువుతున్నాడు. "అపహృతాభరణం తన అవులపాకలో దాచుకొని పట్టుబడ్డాడు గనుక శిక్షార్హుడు."

అజ్ఞాతవ్యక్తి జడ్జికి నమస్కరించాడు.

"ప్రభూ, నేను ముద్దాయి న్యాయవాదిని."

"అయితే?"

"నా దొక చిన్న విజ్ఞప్తి"

ఆలోచించాడు జడ్జి. సరే రెండు మాటలలో నీ వాదం చెప్పివెయ్యాలి అవి అన్నాడు.

ప్రేక్షకుల సర్వేంద్రియాలూ ఒక్కటై శ్రవణద్వయిలో చేరాయి వర్ధనం - రంగస్వామి కంగారుపడ్డారు. రంగస్వామి లేచి ఏదో చెప్పబోయాడుగాని జడ్జి వారించాడు.

"నీటిబోదెవద్దజరిగిన పరాభవం తీర్చుకోడానికి స్వయంగా రాత్రి 12 గంటలకి గోవర్ధనం గారే కాసులపేరు పట్టుకొనివెళ్లి నారాయుడి దూడలపాకలో దాచి వచ్చాడు.

కనుకనే సబిన్సుపెక్టరుతో నారాయుడి దూడలపాక వెదకమన్నాడు.

"సబిన్సుపెక్టరూ ఏమంటావు?"

"సత్యం అన్నాడు సబిన్సుపెక్టరు. ఎందుకన్నానా అని తరువాత బాధపడ్డాడు వర్ధనం - రంగస్వామినాయుడి కేసి క్రోధంగా చూచాడు. అంతా బూడిదపాలు చేశాడని అజ్ఞాతవ్యక్తి మీద నిప్పులు క్రక్కుతున్నారు.

రాగం అపశ్రుతికి రావడం చూచి రంగస్వామి మెల్లగా అవతలకు జారాడు. డబ్బుతోపాటుగా సానుకూలమైన దనుకొన్న కార్యం విఫలమైపోయిందనుకుంటూ తలవంచుకొన్నాడు వర్ధనం. తనస్వైర విహారానికి కడ్డు లేదనుకొన్న వర్ధనానికి శృంగభంగమయింది. ఎటువంటి వాళ్లనైనా జయించి విజయం సంపాదించిపెట్టే ఆయుధం మొరవోయిందని అతని కిప్పుడు తెలిసింది. నారాయుడు విడుదల చేయబడ్డాడు.

ఆరి పోనున్న ఆశాజ్యోతిని అఖండ జ్యోతిగా చేసిన ఆ అజ్ఞాతవ్యక్తికోసం - అందరూ మాలెయ్య, రామన్న, మున్సబు, గ్రామస్థులూ అన్వేషించారు. అజ్ఞాతవ్యక్తి అదృశ్యమయ్యాడు.

గ్రామస్థులంతా నారాయుడిని కౌగలించుకొన్నారు. అందరి నేత్రాలలో ఆనందబాష్పాలు చిందులాడుతున్నాయి.

స్విస్ పనితనముయొక్క అందమైన నమూనా

దివ్యమైన తరుణము



ఒక సారి తెప్పించిచూడండి

మన ప్రియమైన బాపూజీ స్మారకార్థము డయల్ మీద మహాత్మగాంధి ఫోటో కలిగిన రిస్టువాచీలు యిప్పుడే స్విజర్లండునుండి దిగుమతిచేసియున్నాము. ప్రతి వాచీకి ప్లాస్టిక్ బాండ్ కలదు. ఒకరికి రెండువాచీలకంటె యెక్కువ పంపబడవు. ఖరీదు రు. 15-8-0 సుపీరియర్ రు. 18/8- బెస్టు రోల్డుగోల్డు రు. 20-8/- రేడియం డయలుతో రు. 22-8/- సుపీరియర్ రు. 25/- బెస్టు రోల్డుగోల్డు రు. 32-8-0.

MODEL WATCH Co,
Post Bag No. 6705, Calcutta 7.